పోరాట యోధుడు అల్లూరి





శ్రీకాకుళం క్రైమ్ : అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ రాధిక



శ్రీకాకుళం కల్చరల్: అల్లూరికి నివాళులు అర్పిస్తున్న యువకులు



శ్రీకాకుళం అర్బన్: గాంధీ స్మృతివనంలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, జేసీ నవీన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: స్వాతంత్య్ర ఉద్యమ పోరాటంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుది ప్రత్యేక స్థానమని శ్రీకాకుళం శాసన సభ్యుడు గొండు శంకర్ అన్నారు. కలెక్టరెట్ సమావేశం మందిరంలో గురువారం అల్లూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే శంకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లూరి వంటి మహనీయుల చరిత్ర భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. జేసీ మాట్లాడుతూ అల్లూరి పోరాట స్ఫూర్తిని గుర్తుంచుకోవాల్సిన ఆవశ్యకత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ ఎం.గణపతిరావు, శ్రీకాకుళం ఆర్డీఓ సీహెచ్ రంగయ్య, కె.ఆర్.సి. ప్రత్యేక ఉప కలెక్టర్ దొరబాబు, డీఎస్ఓ శాంతిశ్రీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనురాధ, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.శ్రీకాంత్, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం కల్చరల్: స్వాతంత్య్ర ఉద్యమంలో తెల్లదొరలకు సింహస్వప్నంగా నిలిచిన పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు అని దంతులూరి రమేష్ బాబు అన్నారు. పీఎస్ కాలనీ వద్ద అల్లూరి కూడలిలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన సంయుక్త కార్యదర్శి కొంద్రు వరప్రసాద్, యువకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం క్రైమ్ : అల్లూరి జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి.ఆర్.రాధిక ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రేమ్‌కాజల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని గాంధీ మందిరం–సమరయోధుల స్మృతివనంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే గొండు శంకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అవధాన పండితులు పైడి హరనాథరావు అల్లూరిపై గేయాన్ని ఆలపించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు సురంగి మోహనరావు, నటుకుల మోహన్, బరాటం లక్ష్మణరావు, వావిలాపల్లి జగన్నాథంనాయుడు, డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, బాడాన దేవభూషణ్, మహిబుల్లాఖాన్, నిక్కు అప్పన్న, నక్క శంకరరావు, పందిరి అప్పారావు, మెట్ట అనంతంభట్లు, కొమ్ము రమణమూర్తి, తర్లాడ అప్పలనాయుడు, గుత్తు చిన్నారావు, టీడీపీ నాయకులు మాదారపు వెంకటేష్, రెడ్డి గిరిజాశంకర్, బహదూర్ భాషా, పట్నాల పార్వతీశం, అంబటి లక్ష్మీరాజ్యం, బాసిన వెంకటేష్, ఇప్పిలి తిరుమలరావు, ప్రధాన విజయరాం, మూకళ్ల శివ పాల్గొన్నారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: విప్లవవీరుడుగా కీర్తిగడించిన మన్యంప్రజల ఆశాజ్యోతి అల్లూరి సీతారామరాజు 126వ జయంతి ఉత్సవాలు గురువారం శ్రీకాకుళంలో ఘనంగా జరిగాయి. అల్లూరి విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళ్లర్పించి, విప్లవీరుడిగా దేశంకోసం ప్రాణాలను అర్పించిన పోరాట యోధునిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పలువురు కీర్తించారు. అల్లూరి జీవిత విశేషాలను గుర్తుచేసుకున్నారు.

శ్రీకాకుళం అర్బన్: పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఘనంగతా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, రిటైర్డ్ గ్రంథాలయాధికారులు ఎస్.వి.రమణమూర్తి, జి.గోవిందరావు, గ్రంథాలయ సిబ్బంది పి.వరలక్ష్మి, యు.కళ్యాణి, పి.రామ్మోహన్, మానస పాల్గొన్నారు.

రణస్థలం: స్వాతంత్య్ర సమరయోధుడు, భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి, స్వాతంత్య్ర పోరాటం కోసం బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఢీకొన్న విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురష్కరించుకుని వారి చిత్రపటాలకు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి, ఎంఈఓలు త్రినాథరావు, బోనెల లావణ్య, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: లావేరు మండలం బుడుమూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జిల్లా అధికారుల సమక్షంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి కె సుధ, వికలాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.కవిత, సెట్‌శ్రీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి బి.ప్రసాదరావు, జిల్లా పర్యాటక సాంస్కృతిక అధికారి ఎస్.నారాయణరావు, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎస్.కె ప్రసాద్, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎచ్చెర్ల క్యాంపస్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఎచ్చెర్ల మండలంలోని పలు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో వీసీ కె.ఆర్.రజిని, అధికారులు నివాళులర్పించారు. కుశాలపురంలో నిర్వహించిన అల్లూరి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు.

జి.సిగడాం: మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి తహసీల్దార్ ఆర్.ఉమామహేశ్వరరావు, డీటీ ఎస్.నిర్మల, గాయత్రి, వీఆర్వోలు నివాళులర్పించారు.



శ్రీకాకుళం న్యూకాలనీ:అల్లూరి జీవిత విశేషాలను వివరిస్తున్న శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు



శ్రీకాకుళం న్యూకాలనీ: అల్లూరి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు పైడి వేణుగోపాలం, పైడి సాంబమూర్తి, ఎస్.వెంకటరమణ



శ్రీకాకుళం అర్బన్: అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న గ్రంథాలయ సిబ్బంది



ఎచ్చెర్ల క్యాంపస్: అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ రజని



రణస్థలం: మహనీయుల చిత్రపటాల వద్ద నివాళుర్పిస్తున్న సాయికుమార్, అధికారులు



ఎచ్చెర్ల: అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు



జి.సిగడాం: తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

క్లుప్తంగా

రణస్థలంలో నిత్య అన్నదానం



నిత్య అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

రణస్థలం: మండల కేంద్రంలో జనసేన నాయకుడు గొర్లె సూర్య నిర్వహిస్తున్న డొక్క సీతమ్మ అన్నదాన కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు గురువారం పాల్గొన్నారు. రెండు వందల రోజులుగా నిత్య అన్నదానం చేయడం పట్ల కుటమి నాయకులు అభినందించారు. అలాగే రణస్థలం ప్రాథమికొన్నత పాఠశాలను ఎమ్మెల్యే పరిశీలించి పలు సూచనలు చేశారు. ఫ్రింజ్ ల్యాబరేటరీ పరిశ్రమలో జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. పరిశ్రమలో భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని పరిశ్రమ యాజమాన్యానికి సూచించారు. కుటమి నాయకులు పాల్గొన్నారు.

సాగునీరు సకాలంలో అందించాలి



ఎస్ఈ సుధాకరరావుకు సమస్య వివరిస్తున్న నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: నారాయణపురం కుడి కాలువ పరిధిలో సాగునీరు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. శ్రీకాకుళం జలవనరులు కార్యాలయంలో ఎస్ఈ పొన్నాడ సుధాకరరావును గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. తోటపాలెం, కొత్తపేట, ముద్దాడ, భగీరథపురం, ధర్మవరం, కొంగరాం, పొన్నాడ, బొంతలకోడూరు నాయకులు సాగునీటి సమస్యలను వివరించారు. తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

చురుగ్గా జల్ జీవన్ మిషన్ పనులు



మాట్లాడుతున్న డీఈఈ సూర్యనారాయణ

జి.సిగడాం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా సుమారుగా 2 వందల కోట్ల నిధులతో ఇంటింటికీ కుళాయి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ పైడి సూర్యనారాయణ వెల్లడించారు. మండలంలోని జాడ, జగన్నాథవలస గ్రామాల్లో గురువారం పర్యటించి కుళాయి పనులను పరిశీలించారు. కొన్ని గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే 80 శాతం వరకు పనుల పూర్తయ్యాయని, మిగిలిన పనులు మరో నెల రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వి.గౌరీశ్వరి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎస్.భవాని పాల్గొన్నారు.

కౌలురైతులకు గుర్తింపుకార్డులు తప్పనిసరి



కౌలు రైతులతో మాట్లాడుతున్న ఏఓ ఉషాకుమారి

శ్రీకాకుళం రూరల్: కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు తప్పనిసరిగా ఉండాలని మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి అన్నారు. గురువారం సానివాడ, ఒప్పంగి, ఖాజీపేట గ్రామాల్లో కౌలురైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలురైతు గుర్తింపు కార్డులు ద్వారా పంట రుణాలు, ఈ–క్రాప్ నమోదు, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం, పంటల బీమా, పంట కొనుగోలు రాయితీ, వ్యవసాయ ఉత్పత్తులు, ఇతర పథకాలు వర్తిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కరెంట్ ఆఫీస్‌లో నాగుపాము కలకలం



పైడిభీమవరం సబ్ స్టేషన్‌లో నాగుపాము

రణస్థలం: మండలంలోని పైడిభీమవరం విద్యుత్ సబ్ స్టేషన్‌లో గురువారం నాగుపాము కలకలం సృష్టించింది. గురువారం మధ్యాహ్నం సమయంలో సెక్షన్ ఆఫీస్‌లోని వచ్చిన నాగుపాము ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేసింది. దీంతో బయట వ్యక్తులను పిలిపించి చాకచక్యంగా పామును పట్టుకుని బయట విడిచిపెట్టారు.

కొత్త కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ సంఘ ప్రతినిధులు



కలెక్టర్‌తో రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు

శ్రీకాకుళం పాతబస్టాండ్ : జిల్లా నూతన కలెక్టర్‌గా గురువారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను జిల్లా రెవెన్యూ సర్వీసుల సంఘం ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరు స్పందిస్తూ త్వరలోనే మళ్లీ కలసి ఉద్యోగుల సమస్యలపై చర్చిద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.వి.ఎన్. రాజు, ఉపాధ్యక్షుడు మురళీధర్ నాయక్, జాయింట్ సెక్రటరీలు బి.శ్రీనివాసరావు, శ్రీరామలింగం, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు డి.సోనికిరణ్, కార్యదర్శి రాజారెడ్డి, ప్రేమ్‌చంద్, శ్రీకాకుళం డివిజన్ కార్యదర్శి డి.ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చీకటిపేటలో పోలీస్ పికెట్

రణస్థలం: మండలంలోని ఎన్‌జీఆర్‌పురం పంచాయతీలో గల చీకటిపేట గ్రామంలో పోలీస్ పికెట్ పెట్టామని ఎస్ఐ కె.గోవిందరావు గురువారం తెలిపారు. గ్రామంలో పక్కపక్కనే ఉన్న ఇరు కుటుంబాల మధ్య గత రెండు రోజులుగా గొడవలు జరుగుతున్నాయన్నారు. ఓ వర్గానికి చెందిన ఉప్పాడ లక్ష్మి, అప్పయ్యమ్మకు, మరోవర్గానికి చెందిన కొమర లక్ష్మడు కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగాయన్నారు. ఈ కోట్లాటలో గాయపడిన ఉప్పాడ అప్పయ్యమ్మ, కొమర లక్ష్మడు కుటుంబ సభ్యులు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ కొట్లాటలో జీరుపాలెం గ్రామానికి చెందిన కొంతమందికి ప్రమేయం ఉన్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఇరువర్గాలకు చెందినవారు ఫిర్యాదులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసిన తరువాతే కేసులు నమోదు చేస్తామన్నారు.

పీఠాధిపతిగా వరసిద్ధి వరప్రసాద్ గురూజీ



వరప్రసాద్ గురూజీకి పట్టాభిషేకం

● లంకపేటలో తూర్పు కాశీక్షేత్రం ఏర్పాటు



గీతాలను ఆలపిస్తున్న శరత్‌చంద్ర

శ్రీకాకుళం కల్చరల్: గార మండలం లంకపేటలోని ఘంటసాల స్మారక పీఠాన్ని తూర్పుకాశీక్షేత్రంగా మారుస్తూ దానికి పీఠాధిపతిగా వరసిద్ధి వరప్రసాద్ గురూజీకి పట్టాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం అంబేడ్కర్ ఆడిటోరియంలో గురువారం పట్టాభిషేక, పౌర సత్కారం, ఘంటసాల గానామృతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ పీఠం అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తామన్నారు. ముందుగా స్వర సామ్రాట్ డాక్టర్ టి.శరత్‌చంద్ర ఆధ్వర్యంలో ఘంటసాల గీతామృతంలో పలు భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో నోరి నారాయణమూర్తి, బాహుబలి సినిమా రచయిత సాయిమాధవ్, సుందరాకాండ శ్రీనివాస్, నల్లి ధర్మారావు, సినీ రచయిత రాజేంద్రకుమార్, దర్శకులు రాజరామన్, సంగీత దర్శకులు ఎంఎంశ్రీలేఖ, సినీ నటులు సుమన్, పి.నాగేశ్వరరావు, శివపార్వతి, సంపూర్ణేష్‌బాబు, గౌతంరాజ్, రామకృష్ణప్రసాద్, సియాద్ రెహ్మాన్, అబ్దుల్ రహమాన్, అరుణ్‌పాల్, విజయభాస్కర్, నిర్మాత రవిరాజ, సర్పంచ్ చల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కుక్కల నియంత్రణకు చర్యలు



హౌసింగ్‌బోర్డు కాలనీలో కుక్కలను తరలిస్తున్న వ్యాను

శ్రీకాకుళం కల్చరల్: నగరంలో కుక్కల బెడదపై 'భయపెడుతున్న శునకాలు' శీర్షికన ఇటీవల సాక్షిలో వచ్చిన కథనంపై నగరపాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు. హర్యానా రాష్ట్రానికి చెందిన స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ సౌజన్యంతో గురువారం హౌసింగ్ బోర్డు కాలనీల కుక్కలను పట్టుకుని శస్త్రచికిత్సలు చేశారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి.వెంకటరావు ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు.

నేడు సీజీఆర్ఎఫ్ వేదిక

అరసవల్లి : శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల రోడ్డులోని నూతన ఎంఆర్‌టీ విద్యుత్ భవన్‌లో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) జరుగుతుందని ఆపరేషన్స్ ఈఈ బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సీజీఆర్ఎఫ్ చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ, సభ్యులు వి.జనార్దనరావు, ఎం.శ్రీనివాస్, డాక్టర్ ఆర్.సురేంద్ర కుమార్‌లకు అందజేయవచ్చని పేర్కొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం



రక్తదానం చేస్తున్న జేసీ నవీన్

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ప్రారంభించారు. 75 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. జేసీ మాట్లాడుతూ 18 ఏళ్ల దాటిన యువత రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. రక్త దానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడాలన్నారు. రెడ్ క్రాస్ సంస్థ రక్తం చేకరించింది. ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్‌రావు, తహసీల్దార్ ఎం.శ్యాంకుమార్, ఎంపీడీఓ రామ్మోహన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత చైతన్య, శిక్షణ అధికారులు కామేశ్వరరావు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

జి.సిగడాం: స్థానిక మోడల్ స్కూల్‌లో ప్రభుత్వం సరఫరా చేసిన స్టూడెంట్ కిట్లును గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నా శామ్యూల్ లెంక, సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి సాయం



శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గాంధీనగర్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ హర్షవిల్లి కార్యాలయంలో సీహెచ్ భార్గవి అనే పేద విద్యార్థినికి చదువు నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ శోభారాణి, జిల్లా చైర్మన్ హారికాప్రసాద్, సభ్యులు నిహార్, చందక పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం



వేదికపై ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ తదితరులు

గార: మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, లేకుంటే జీవితంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ హెచ్చరించారు. గురువారం కె.మత్స్యలేశం పంచాయతీలో గంజాయి వినియోగం, బెల్ట్‌షాపుల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, మద్యానికి బానిసై జీవితం నాశనం చేసుకుంటారని చెప్పారు. వీటికి అడ్డుకట్ట వేయాలన్నారు. సమావేశంలో సర్పంచ్ బి.లలిత, బుద్దా స్కూల్ కరస్పాండెంట్ బి.ఎర్రన్న, జి.శ్రీను, రవి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం తొలగించాలి



రోడ్డు పక్కన మదుము నిర్మాణం చేపడుతున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: జాతీయ రహదారి నుంచి ఫరీదుపేటకు వెళ్లే రోడ్డు పక్కన పంచాయతీ అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాన్ని తొలగించాలని గ్రామ సచివాలయంలో ఉపసర్పంచ్ భర్త సత్తారు గోపి గురువారం ఫిర్యాదు చేశారు. పైడి రంగరామానుజులు అనే వ్యక్తి ఈ నిర్మాణం చేపట్టారన్నారు. రామసాగరానికి వెళ్లే కాలువ నీటి ప్రవాహాన్ని అడ్డుకోవటం వల్ల రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. గతంలో కూడా అక్రమ నిర్మాణాన్ని పంచాయతీ సిబ్బంది తొలగించారని, మళ్లీ నిర్మాణం చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఎంపీడీఓ కార్యాలయం పరిపాలన అధికారి రామ్మోహన్ ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి, వీఆర్వో, ఈఓపీఆర్డీ నిర్మాణాన్ని పరిశీలించి నివేదిక అందజేశారు.

ఆరుచోట్ల అక్రమ నిర్మాణాలు..

ఫరీదుపేట గ్రామ పరిధిలో ఆరుచోట్ల అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, వాటిని కూడా తొగించాలని పైడి రంగరామానుజులు గ్రామ కార్యదర్శికి, ఎంపీడీఓకు గురువారం ఫిర్యాదు చేశారు. న్యాయం అందరికీ ఒకేలా ఉండాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న అన్ని నిర్మాణాలను అధికారులు పరిశీలించాలని కోరారు.

గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యలు పరిష్కరించాలి



డీవీఈఓకు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న గెస్ట్‌ఫ్యాకల్టీ సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పదేళ్ల నుంచి కనీస వేతనాలకు నోచుకోకుండా పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలకు న్యాయం చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల జిల్లా గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా జగ్గారావు, ప్రధాన కార్యదర్శి బడ్డ గణేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇంటర్మీడియెట్ విద్య జిల్లా వృత్తి విద్యాశాఖాధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శివ్వాల తవిటినాయుడను గురువారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కేవలం రూ.10వేల వేతనానికి పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్, పార్ట్‌టైం వ్యవస్థలో విలీనం చేసి న్యాయం చేయాలన్నారు. మార్చి జీతాలు త్వరితగతిన మంజూరయ్యేలా చూడాలని విన్నవించారు.కార్యక్రమంలో జె.ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అరసవల్లి: నగరంలో గుజరాతిపేట సబ్‌స్టేషన్ పరిధిలో 11 కె.వి.ఇండస్ట్రీయల్ ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఆపరేషన్స్ ఈఈ బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్, పెయ్యలవానిపేట, వరం కాలనీ, నవభారత్ జంక్షన్, రాజరాజేశ్వరి కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.